www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | గురువారం | 24 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00


మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

# యుద్ధానికి మద్దతివ్వం..






- ఉగ్రవాదంపై పోరుకు ఏకతాటిపై నిలవాలి
- ఆ ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు
- పరోక్షంగా చైనాను ఉద్దేశించి వ్యాఖ్యలు
- బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా చర్చలు
- జిన్పింగ్తో ప్రధాని మోడీ సమావేశం

న్యూఢిల్లీ,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : రష్యాలోని కజన్లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16 వ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసు కుంది. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షు డు షీ జిన్ పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లా డుతూ.. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడు కోవడం ఇరు దేశాల ప్రాధాన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమా వేశం అవుతున్నాం. భారత్–చైనా సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యమని విశ్వసిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మోడీ – జిన్పింగ్ల అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి. వాస్తవాధీన రేఖ (ఎల్సి) వెంబడి కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వీరి భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోడీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోడీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోడీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోడీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్సెస్బర్గ్ సమ్మిట్ అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశర చేశారు.

# మీరే నా ధైర్యం

- వయనాడ్ ప్రజలు మా కుటుంబ సభ్యులే
- వారికి సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చా
- వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి
- అగ్రనేతల సమక్షంలో నామినేషన్ దాఖలు
- చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు
- పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి




వయనాడ్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయాని కంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం

## బిసి సమస్యల కోసం

# పార్లమెంట్ ముట్టడి

### - 26న ముట్టడి కార్యక్రమం చేపడతాం : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు.బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రకటించారు. జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హొటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నంద గోపాల్, ఉదయ్, నీల వెంకటేశ్, రాఘవ, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మీరే నా ధైర్యం



మొదటిపేజీ తరువాయి మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసు కునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటిం చినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడక్కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ.. తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని ఆశీర్వదించాలన్నారు. వయనాడ్ నుంచి అధికారికంగా ఒకరు పార్లమెంట్కు ప్రాతినిధ్యం వహిస్తే.. మరొకరు అనధికారికంగా వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తా మన్నారు. ఇక్కడి ప్రజల కోసం తాను ఎప్పటికీ పోరాడుతూనే ఉంటానన్నారు. తన తల్లి ఇక్కడ ఉన్నారని, తండ్రి చనిపోయిన తర్వాత తన సోదరి ప్రియాంక గాంధీ అమ్మను చూసుకుంటు న్నార్నారు. ప్రియాంక 17 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పోయిందని, అయినప్పటికీ తమ తల్లికి తోడుగా నిలిచిందని రాహుల్ తెలిపారు. ప్రియాంకగాంధీ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలే కుటుంబమన్నారు. ఆ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలకు తన సోదరిని అప్పగిస్తున్నానని, ప్రియాంక గాంధీని ఇక్కడి ప్రజలే రక్షించుకోవాలన్నారు. అనధికార ఎంపీగా తాను కూడా తరచూ వయనాడక్కు వస్తుంటానని రాహుల్ గాంధీ తెలిపారు. వయనాడ్ సభలో సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గేతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. వయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తుండగా.. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) నుంచి సీపీఐకి చెందిన సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తన రాజకీయ అనుభవం ఆధారంగా ప్రియాంక గాంధీకి సవాలు విసిరారు. సింగపూర్, నెదర్లాండ్స్లో పనిచేసిన నవ్య కోజికోడ్ కౌన్సిలర్గా ఉన్నారు. కేరళలోని వయనాడ్ లోక్సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వయనాడ్లో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొనగా.. ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ప్రియాంక, రాహుల్ ముందుకుసాగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో రాహుల్, ప్రియాంక ఉత్సాహంగా కనిపించారు. మధ్యలో కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. అలాగే రాహుల్, ప్రియాంక తన ర్యాలీ దృశ్యాలను స్వయంగా ఫోన్లో చిత్రీకరించారు. ర్యాలీకి ముందు పార్టీ నాయకుల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ర్యాలీ తర్వాత పార్టీ కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వయనాడ్ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రచారం జరిగినా ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం మాత్రమే నిర్వ హించారు. వయనాడ్ లోక్సభ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో ఆమె ఇక్కడి నుంచి పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయబరేలీ స్థానాల నుంచి పోటీచేయగా.. రెండు చోట్ల విజయం సాధించారు. దీంతో వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్ 13న ఇక్కడ పోలింగ్ జరగనుంది. 2019 లోక్సభ ఎన్నికలకు ముందు ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రియాంక గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రియాంక గాంధీ ఎంపీగా గెలిస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక కలిసి పార్లమెంటులో అడుగుపెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది.

# తెలంగాణలో బీసీ కులగణన చేయాలి



హైదరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పాలని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. " కులగణన చేసేందుకు గ్రామాలకు, మండలాలకు అధికారులు వస్తారు. ప్రజలు వివరాలు ఇచ్చి సహకరించాలి. బీసీ కులగణన జరిగితే వారి జనాభా ఎంతో తెలుస్తుంది. ఎస్సీ, ఎస్టీలు అందరూ వారి జనాభా తెలియాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన తెలంగాణలో మొదలుపెట్టారు. గతంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. బీసీల పిల్లలు ఐఐటీ, ఐఐఎంలో చదువుతున్నారు. అందరూ కులగణనను వినియోగించుకోవాలి. వివరాలు ఇవ్వడం ద్వారా పంచాయతీ, మేయర్ ఎన్నికల్లో అందరికీ అవకాశం ఉంటుంది. ప్రధాని మోదీ పదేళ్ల నుంచి అధికారంలో ఉన్నారు. కానీ ఆయన ఇంతవరకూ కులగణన చేయలేదు. గణన జరిగితే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ వస్తుంది" అని చెప్పారు. మరోవైపు బీసీ కులగుణనపై తెలంగాణ హైకోర్టు సెప్టెంబరు 10న కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీ కులగణనపై బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ వేసిన పిటిషన్పై హైకోర్టులో సెప్టెంబర్ 10న వాదోపవాదాలు జరిగాయి. ఈ మేరకు హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే కులగణన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈనెల 28 నుంచి కులగణన ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది..పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వే కోసం జీవో 18ను తీసుకొచ్చామని చెప్పారు. ఈ సర్వే 60 రోజుల పాటు (రెండు నెలలు) కొనసాగుతుందని తెలిపారు. బీసీ కుల గణనను పూర్తిగా సేకరించిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు (గ్రామ పంచాయతీ ఎన్నికలు) జరుగుతాయని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియలో రాష్ట్ర ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని, 60 రోజుల వ్యవధిలో ప్రతి ఇంటి వివరాలను సేకరించే విధానాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు. కుల గణనలో ప్రధానంగా అయిదు అంశాలపై (కులాన్ని కూడా కలిపితే ఆరు అంశాలు) దృష్టి పెట్టాలని ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటుతనం వంటి అంశాలపై సమగ్రమైన డేటాను సేకరించనుందని చెప్పారు. కులాల ఆధారంగా వివిధ వర్గాల వివరాలను సేకరించడం ద్వారా ప్రతి కుటుంబానికి లభిస్తున్న అవకాశాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకోవడానికి ఈ డేటా ఉపయోగపడుతుందని వివరించారు. కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అని మంత్రి పొన్నం క్లారిటీ ఇవ్వడంతో రెండు నెలల తర్వాత ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని భావిస్తున్నారు.

# న్యాయవాది.. జర్నలిస్టులుగా ఎలా పనిచేస్తారు?



హైదరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : లా ప్రాక్టీస్ చేస్తున్న వారు జర్నలిస్టు వృత్తిలో పనిచేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ తరహా ద్వంద్వ పాత్రలకు తాము అనుమతించమని తేల్చిచెప్పింది.ఓ కేసు విచారణలో భాగంగా ఓ న్యాయవాది- ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తున్నాడని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అనంతరం ఈ వ్యవహారంపై స్పందించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నోటీసులు సైతం ఇచ్చింది.'లా చేస్తూ జర్నలిస్టా ఉండకూడదు..!'బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్పై న్యాయవాది మహ్మద్ క్రమాన్ వేసిన పిటిషన్పై జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ ఏజీ మసిహ్లాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా, న్యాయవాది క్రమాన్- ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా కూడా పనిచేస్తున్నట్టు ధర్మాసనానికి తెలిసింది. దీనిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది.బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం.. లాయర్గా ప్రక్టీస్ చేస్తున్న వారు ఇతర వృత్తుల్లో ఉండకూడదు! "లాయర్ అయినా అవ్వాలి లేదా జర్నలిస్ట్ అయినా అవ్వాలి. ద్వంద్వ పాత్రలను ఒప్పుకోము. ఇది ఎంతో గొప్ప వృత్తి.

# విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేయొద్దు
## - ఆర్టీసీ ఎండి సజ్జనార్



హైదరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థులు ప్రమాదకరంగా ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్నారు.ఆర్టీసీ బస్సులు సరిపడ లేకపోవడం వల్లే ప్రమాదకరంగా ప్రయాణం చేయవలసి వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్ రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటుందని.. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ఎప్పటికప్పు డు బస్సులను అందు బాటులో ఉంచుతున్నారని తెలిపారు. అయినా కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ వీపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చిందని తెలిపా రు.కాగా, టీజీఎస్ఆర్టీసీకి చెందిన ఒక బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తోన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఈ విషయం ఆర్టీసీ యాజమాన్యందృష్టికి వచ్చిందని తెలిపారు.రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించిందని.. ఆ దిశగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంద ని తెలిపారు. విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేం దుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉందని వెల్లడించారు. తమ వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకొని ఫుట్ బోర్డు ప్రయాణం సురక్షితం కాదన్నారు.

# నల్లగొండ జిల్లా కార్యాలయం కేసులో బీఆర్ఎసకు ఎదురుదెబ్బ




నల్లగొండ,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం కూల్చివేతకు సంబంధించిన వ్యవహారంలో బీఆర్ఎసకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎలాంటి అనుమతిలేకుండా నిర్మించిన సదరు అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని పేర్కొంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. రూ.లక్ష జరిమానా చెల్లించాలన్న ఆదేశాలను మాత్రం పక్కనపెడుతూ సింగిల్ జడ్జి తీర్పును సవరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ గ్రామపరిధిలో ఎకరం భూమిని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం నిర్మించుకోవడానికి జీవో 167, జీవో 66 ద్వారా 2019లో కేటాయించారు. నల్లగొండ మునిసిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా భారీ ప్రహరీతో రెండంతస్తుల భవనాన్ని నిర్మించారు.తర్వాత ఆ భవనాన్ని రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్కు దరఖాస్తు చేశారు. ఎలాంటి అనుమతిలేకుండా నిబంధనలకు విరుద్ధంగా కట్టినందున దరఖాస్తును తిరస్కరించిన అధికారులు.. అక్రమ కట్టడాన్ని 15 రోజుల్లో తొలగించాలని నోటీసులు జారీ చేశారు. దీనిపై హైకోర్టులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చినప్పటికీ రెండో పిటిషన్ దాఖలు చేసి చట్టాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారంటూ సింగిల్ జడ్జి .. ఆ పిటిషన్లను కొట్టేయడంతోపాటు రూ.లక్ష జరిమానా విధించారు. దీనిపై బీఆర్ఎస్ నల్గొండ జిల్లా శాఖ డివిజన్ బెంచ్లో అప్పీళ్లు దాఖలు చేసింది. వీటిపై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సమర్థించింది.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు



హైదరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : పోలీసు వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తన కబంధహస్తాల్లో పెట్టుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే పోలీసులను వినియోగిస్తుండడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిపోయాయని, పట్టపగలే హత్యలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వకుండా.. వారి విధులకు ప్రభుత్వంలోని పెద్దలు అడ్డంకులు సృష్టిస్తుండడంతో వారు డ్యూటీలు కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. వెంటనే హోంశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.ప్రశాంతమైన హైదారబాద్ నగరంలో పట్టపగలు హత్యలు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్లోని అంబర్పేట పోలీసస్టేషన్ పరిధి సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో ఇటీవల హత్యకు గురైన వృద్ధ దంపతులు పి.లింగారెడ్డి, పి.ఊర్మిళారెడ్డిల కుమార్తెలను బుధవారం అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్తో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ.. హత్యకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటి నిర్వహణను కూడా చేయలేని స్థితిలో ఉందని విమర్శించారు. చాలామంది సీనియర్ సిటిజన్లు హైదరాబాద్లో ఒంటరిగా ఇళ్లలో ఉంటారని, అలాంటి వారికి రక్షణ కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుమ్మడిదల,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గుమ్మడిదల ఎంపీఆర్ ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 - 10వ తరగతికి చెందిన విద్యార్థులు బుధవారం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి పూలమా శాలువా జ్ఞాపకలతో సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో గడిపిన క్షణాలను మరొకసారి గుర్తు చేసుకున్నారు ఉపాధ్యాయులు సుధారాణి, స్వప్నరేఖ, సారా శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, సారా రాజు, బిక్షపతి, హాజరయ్యారు ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల అనంతరం విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు కార్యక్రమంలో మంగయ్య, తులసి కుమార్, కృష్ణ, నాగేష్, ప్రభాకర్ రెడ్డి, దయాకర్, సంతోష్, వరలక్ష్మి, భాగ్యరేఖ, నీలిమ, అరుణ,సునీత తదితరులు పాల్గొన్నారు.

---

# వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి.. బాధతో కుటుంబ సభ్యులు



గుమ్మడిదల,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : గొర్రెల కొటంపై వీధి కుక్కల దాడిలో తూపతి కృష్ణకు చెందిన 12 గొర్రెలు మృతి చెందడం కుటుంబ సభ్యులను ఒక్కసారిగా కలిసివేసిన ఘటన గుమ్మడిదల గ్రామంలో చోటుచేసుకుంది ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పశు వైద్య అధికారిని డాక్టర్ అరుణతో పాటు పార్టీ స్థానిక నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో వీధి కుక్కల విపరీతంగా ఉన్నాయని వాటిని సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు వాటి వల్ల ప్రధాన రోడ్లలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎందరో అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ సమస్య ఉందని జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని కోరారు గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్రాంరెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, యాదగిరి, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్





సదాశివపేట,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సదశివాపేట పట్టణంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం నాడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రత్న ప్రసాద్ కళాశాల అవసరాలకు సంబంధించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందులో ఉమెన్స్ హాస్టల్ సదుపాయం, ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ గ్రిల్ ఏర్పాటు, కళాశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణము, తాగునీటి సదుపాయము, మరియు బాలికలకు రెస్ట్ రూమ్ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. ఈ విషయం పై సహృదయంతో వాటిని సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తరువాత ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా సెమినార్ హాల్లో విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో వసతుల కల్పనకు తన సహకారం ఉంటుందని , విద్యార్థులు చదువులో రాణిస్తూ జీవితంలో పైకి ఎదగాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్న ప్రసాద్, వారితోపాటు రాష్ట్ర నాయకులు శివరాజ్ పటిల్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికోడ్ క్రికెట్ టోర్నిలో విజేతలకు బహుమతుల ప్రధానం






రాయికోడ్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో మండల్ లెవల్ సీసన్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం నాడు రాయికోడ్,రేగోడ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ యొక్క మ్యాచ్ లో రాయికోడ్ జట్టు రేగోడ్ జట్టుపై విజయం సాధించి కప్ ను కైవసం చేసుకుంది. ఈ యొక్క ఫైనల్ మ్యాచ్ ను వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ మక్సూద్ అన్నదానం ఏర్పాటు చేశారు. మరియు గెలుపొందిన జట్టుకు, ఓడిపోయిన జట్టుకు బహుమతులను వారి సొంత ఖర్చుతో బహుకరించారు.వారిని ఆటగాళ్లు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆటగాళ్లు అందరు మంచి ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య,మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం,పోలీస్ కృష్ణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

---


# ఈనెల 25 న చలో హైదరాబాదు సి డి యం ఎ, కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి



సంగారెడ్డి,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రా కార్మికులు కనీస వేతనాలు అమలు చేయాలని ఆలోపు కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై చలో 25 తేదీ సి డి ఎం ఏ ఆఫీస్ ముందు ధర్నాలో విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ మున్సిపాలిటీ పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ఈనెల 25న చలో హైదరాబాద్ సి డి ఎం ఏ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి మున్సిపాలిటీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్న ,వీరి శ్రమను ప్రభుత్వాలు గుర్తించక పొగ , ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పి ఆర్ సి లో కనీస వేతన 26,000 రూపాయలతో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వాలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు డి ఏ అమలు చేయాలని, కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు నిమిత్తం 30 వేలు ఇవ్వాలని తక్షణ సాయంగా ఆ కుటుంబానికి అదుకోవాలని కార్మికులకు వర్ష కాలంలో రెయిన్ కోట్లు,చలికాలంలో స్వెటర్లు,సంవత్సరానికి ఒక్కసారి తప్పనిసరిగా సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె,షులు ఇతర సామాగ్రిని అందించాలని, వివిధ విభాగాలలో పనిచేస్తున్న విభాగాల్లో చదువు మరియు వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా, సానిటరీ ఇన్స్పెక్టర్ గా కంప్యూటర్ ఆపరేటర్లు,గా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు కల్పించాలని,ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు 25 లక్షల బీమా చేపించాలి. రాత్రిపూట పని చేసే కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ , ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో కొన్ని మునిసిపాలిటీలలో జమ చేయడం లేదని మున్సిపాలిటీ (అధికారులు) బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కార్మికులు వయస్సు పైబడ్డ, లేదా అనారోగ్యానికి గురైన లేదా చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదాలకు, అనారోగ్యాలకి గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సాయం అందించడం లేదు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్లన్నీ అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు.

---

# శ్రీ సాయి చైతన్య స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల పసి పాప ప్రాణం బలి






పెద్ద శంకరంపేట,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు ఢీకొని అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామ శివారులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది..అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మత్త లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని అశ్విని (6) పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య స్కూల్లో ఒకటవ తరగతి చదువుతుంది.. ప్రతిరోజు మాదిరిగానే బుధవారం కూడా పాఠశాల ముగిసిన అనంతరం గ్రామాలలో పిల్లలను దించేందుకు వెళ్లిన బస్సు లక్ష్మాపూర్ లో అశ్విని అనే విద్యార్థిని ని దించిన సమయంలో విద్యార్థిని ఎటు వెళ్తుందో గమనించకుండా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా పాఠశాల బస్సు ఢీకొనడంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది.. డ్రైవర్ నిర్లక్ష్యమే విద్యార్థిని మృతికి కారణంగా పేర్కొంటున్నారు.. తెలుస్తుంది.. సంఘటన స్థలంలో విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు రహదారి పైన కూర్చుని రోదిస్తున్న తీరు అందరిని కలిసివేసింది.. మక్త లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని చందు సరితల కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.. మొదటి కుమార్తె అశ్విని పాఠశాల ముగించుకొని ఇంటికి వస్తుందని ఎంతో ఆశగా తల్లిదండ్రులు ఎదురు చూస్తుండగా ఇంతలోనే అశ్విని మృతి చెందిన పట్ల వారు రోధిస్తున్న తీరు అందర్నీ కలిసివేసింది.. పాఠశాల యాజమాన్యం పై బస్సు డ్రైవర్ పై పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.. సంఘటన స్థలానికి అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్. ఏ ఎస్ ఐ సునీత పులి సిబ్బంది చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సిర్గాపూర్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సిర్గాపూర్ మండలం గర్డేగావ్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు పండరి గోండా మనమరాలి నామకరణ మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, మాజీ సర్పంచులు బాలాజీ, కేరోబారావు, విజయ్ కుమార్, నాయకులు తుకారాం, శంకర్ రావు, సాయి గొండా, బీరప్ప తదితరులు ఉన్నారు.

---

# పసుపు పంట సాగు విస్తీర్ణం పెంచిన రైతులు



కొండాపూర్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ గత సంవత్సరంలో పసుపు అంట వేస్తే లాభాలు వస్తాయా రావా అనే అనుమానంతో కొంతమంది రైతులు పసుపు పంటను వేశారు. కాని చివరికి వేసిన పసుపుపంటనే ఆ రైతులను లాభాలతో ముంచెత్తింది. దీంతో ఈ సంవత్సరం రైతులు పసుపు పంట సాగు విస్తీర్ణం మరింత పెంచారు. గత మూడు నాలుగు ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పసుపు పంటకు మంచి ధర పలికింది దీంతో పసుపు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపి సాగు విస్తీర్ణం పెంచారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 50% ఎక్కువ విస్తీర్ణంలో పసుపు పంట సాగు అవుతుందని ఎన్ని వర్షాలు పసుపు పంటకు ఏమి కాదని ఈసారి మంచి ధరలు పలుకుతే ఘట్టెకుతామని పసుపు రైతు లు మెతుకు సీమ పత్రికకు తెలిపారు.

---

# జి ఎహ్ ఎం సి నిధుల 2కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం





పఠాన్ చేరు,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : జి ఎహ్ ఎం సి నిధులు 2కోట్ల రూపాయలతో పటాన్చెరువు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ నుండి గౌతమ్ నగర్ శాంతి నికేతన్ పాఠశాల వరకు నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రొడ్డును చదును చేయగా, అక్కడ చిరు వ్యాపారం చేస్తున్న కూరగాయల దుకాణ దారులు చదును చేస్తున్న రోడ్డుపై కూరగాయలు అమ్ముతున్నారు. దీనితో రోడ్డు పనులకు ఇబ్బందిగా ఉందని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి తెలియజేయగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ నిన్న ఉదయం రోడ్డు వేస్తున్న పాత మార్కెట్ స్థలానికి వెళ్లి అక్కడ వ్యాపారం చేస్తున్న కూరగాయల దూకాణ దారులతో మాట్లాడడం జరిగింది. మార్కెట్ రోడ్డులో పైపు లైను వేసిన తర్వాత రోడ్డు వేయకపోవడం వల్ల రోడ్డంతా గుంతల మయంగా మారిందని, వర్షానికి నీరు నిలిచి పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ప్రజలందరి సౌకర్యార్థం 2కోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నందున రోడ్డుపైన షాపులు నడుపుతున్న వారందరూ దయచేసి సహకరించాలని కోరడం జరిగింది. నూతన రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని అలాగే రోడ్డు బాగుంటే ఎక్కువమంది ప్రజలు షాపులకు వస్తారని తద్వారా దుకాణదారులకు కూడా మేలు జరుగుతుందని కార్పొరేటర్ చిరు వ్యాపారులకు నచ్చజెప్పడం జరిగింది.

---

# సంగారెడ్డి కార్పోరేషన్లో కులబ్ గూర్ గ్రామాన్ని విలీన చేసే ప్రయత్నం సరికాదు

- నేటికీ 90శాతం ప్రజలు కూలీలు, వ్యవసాయ కార్మికులే
- ప్రజాభిప్రాయం లేకుండా కార్పోరేషన్లో విలీనం వంటి ప్రయత్నాన్ని విరమంచుకోవాలి
- కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పి.కృష్ణ



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : నేటికీ 90 శాతం మంది కూలి పనులు, వ్యవసాయ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. కులబ్ గూర్ గ్రామాన్ని సంగారెడ్డి పట్టణాన్ని కార్పొరేషన్ చేసి అందులో సమీప గ్రామాలను విలీనం చేస్తారనే ప్రచారం జరుగుతోందని, దీనిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఉపాధి హామీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నాయన్నారు. కార్పొరేషన్లు విలీనం చేస్తే ఉపాధి హామీ పనులకు సైతం ప్రజలు దూరం అవుతారని తెలిపారు. పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదని ఇప్పటిదాక మున్సిపల్, కార్పొరేషన్లో విలీనం చేసిన గ్రామాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని పంట పొలాలతో కళకళలాడే గ్రామాన్ని కార్పొరేషన్ లో కలుపొద్దని డిమాండ్ చేశారు.ప్రజాభిప్రాయం లేకుండా కార్పొరేషన్లో విలీనం వంటి ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# శివంపేట మండలం ప్రజావాణి లిదరఖాస్తులు విచారణ అదనపు కలెక్టర్

- కుంచాన్ పల్లి రోడ్డు పంచాయతీ గురించి ఆరా
- ఫారెస్ట్ రెవిన్యూ భూవివాదాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన
- మెదక్ జిల్లా శివంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు





మెదక్ ప్రతి నిది,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు శివంపేట మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా శివంపేట మండలంలో ప్రజావాణి దరఖాస్తులు సంబంధిత అధికారులతో కలిసి విచారణ జరిపిన అనంతరం కుంచంపల్లి రోడ్డు పంచాయతీ గురించి క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఫారెస్ట్ రెవిన్యూ వివాదాలకు సంబంధించిన శివంపేట మండలం నవాబ్ పేట గ్రామం సందర్శన సర్వేనెంబర్ 5 రెవెన్యూ ఫారెస్ట్ వివాదాలను పరిష్కరించిన తగు చర్యలను తీసుకోవాలని అధికారులు ఆదేశించారు కుంచాన్ పల్లి గ్రామ శివారులో హంసాని కుంట గ్రామానికి సంబంధించి రైతు పొలం రహదారిని హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారు కబ్జా చేసినందున దానిని పరిశీలించి సర్వే చేసి పునరుద్ధరించాలని తాసిల్దార్ కమలాద్రిని ఆదేశించారు అంశానికుంట సింకం కు సంబంధించి బౌండరీ ఫిక్స్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివంపేట తాసిల్దార్ కమలాద్రి , ఆరే కిషన్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# చెరుకు కు మద్దతు ధర అందించాలి

- చక్కర కర్మాగారాలు యజమాన్యాలు రైతులకు సహకరించాలి.
- చక్కర కర్మాగార యజమాన్యాలు రైతు సంఘాలతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : చెరుకు సాగు ఖర్చులు గణనీయంగా పెరిగిన కారణంగా చెరుకు పంట సాగు చేసే రైతులకు మద్దతుధర అందించే విధంగా చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం చెరుకు రైతులు, చక్కెర కర్మ గారాల యజమాన్యాలతో వివిధ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు . చెరుకు మద్దతు ధర, కూలీల కొరత, వాహనాల సౌకర్యాల సమస్యలపై ఈ సమీక్ష లో చర్చించారు . ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం చెరుకు మద్దతు ధరను మేట్రిక్ టన్నుకు (MT) రూ. 3682/-గా నిర్ణయించిందని అధికారులు తెలియజేశారు. రైతుల అభిప్రాయం ప్రకారం, 2024-25 సంవత్సరం కోసం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మేట్రిక్ టన్నుకు రూ. 4500/- చెల్లించాలన్నరైతుల డిమాండ్ను షుగర్ ఫ్యాక్టరీ ల యజమాన్యాల ముందు ఉంచారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు న్యాయం జరిగేలా, పంటకు తగిన ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తన పంటలకు తగిన లాభాలను పొందాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మరింత చురుకుగా వ్యవహరించాలని అన్నారు. నేటి పరిస్థితుల్లో సాగు ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని, యాజమాన్యాలు తగిన మద్దతు ధరను ప్రకటించాలని సూచించారు. రానున్న కాలంలో చెరకు పంట సాగు,దిగుబడులు తగ్గకుండా ఉండాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు ,ఇప్పటి నుండే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరుకు పంటకు సరైన ధర అందించే విధంగా మద్దతు ధర పెంపు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాలను పరిష్కరించడం ద్వారా రైతుల భవిష్యత్తు దృఢంగా ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీంతో రైతులు చెరుకు సాగు మరింత పెంచే అవకాశం ఉందని దీంతో పరిశ్రమలకు కావలసినంత చెరుకు భవిష్యత్తులో సరఫరా అయ్యే అవకాశము ఉందన్నారు. ముఖ్యంగా చెరుకు పంట సాగులో పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాల కారణంగా పంట సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. చెరుకు టన్ను కు కనీసం రూ. 4500/- మద్దతు ధరగా నిర్ణయిస్తేనే రైతులు లాభదాయకంగా వ్యవసాయం చేయగలమని రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్లకు, కలెక్టర్ కు వివరించడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారాలు అందించాలని కోరారు . ఈ సమీక్షలో సి డి సి చైర్మన్ రామిరెడ్డి , షుగర్ కేన్ కమిషనర్ రాజశేఖర్ , రైతు సంఘం నాయకులు, గణపతి షుగర్, గాయత్రి షుగర్స్ మాగి, గంగా కావేరి ఆగ్రో ప్రోడక్ట్ ఫ్యాక్టరీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన తట్టు నారాయణ



జహీరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : మండలంలోని ఆనేగుంట గ్రామంలో గతంలో పీఏంజిఏస్ వై కింద నాలుగు కోట్ల ముప్పై ఒక లక్షల రూపాయల రోడ్డు ను మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మానిక్ రావు మంజూరు చేసిన రోడ్డు పనులను కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన పనులను వారి ఆదేశాల మేరకు బుదవారం జహీరాబాద్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ప్రారంబించారు. కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఏ ఈ నవీన్ కుమార్ మాజీ సర్పంచులు హన్మన్న జగదీష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం, నాగంకెరీ కిష్టయ్య ,కోమారి కిష్టయ్య,గొల్ల నర్సిములు, వడ్ల రఘుపతి,స్వామిదాస్, లక్మయ్య, చెంద్రయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు యువత డ్రగ్స్ కు బానిసలు కావొద్దు



జిన్నారం,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో "తెలంగాణ సాంస్కృతిక సారథి" సంగారెడ్డి జిల్లా కళాబృందం జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో కళా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు, యువకులు డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని వివరించారు. యువత వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గేయాలు ఆలపించారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సమాజంలో వస్తున్న వింత పోకడల వల్ల నేడు మానవ విలువలు వెతుక్కోవలసిన గడ్డు పరిస్థితిలు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహానికి దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు శారీరకంగా మానసికంగా కృంగదీసి ప్రాణాల మీదకు తెస్తాయని తెలిపారు. భవిష్యత్తులో రాణించలేక మరింత వ్యసనానికి బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పులు గమనించినట్లయితే నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. కళాకారుల పాటలు గ్రామస్తుల్ని ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో కళాకారులు ఎ.సునీల్ కుమార్, డి.రమేష్, ఎన్.దుర్గేష్, ఇ.వినేష్, బి.నవీన్, జి.శంకర్, పి.సంధ్య, పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.

---


# ప్రభుత్వ పాఠశాలలో వంట గదికి తాళం వేసిన మాజీ సర్పంచ్ చంద్రవ్వ



నారాయణఖేడ్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : నియోజకవర్గం కంగ్టి మండలం దేగుల్వాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వంట గదికి మాజీ సర్పంచ్ చంద్రవ్వ తాళం వేసిన ఘటన విద్యార్థుల భోజన సౌకర్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆమె వంటగది భవనం నిర్మాణానికి చేసిన ఖర్చు ఇంకా చెల్లించకపోవడం వల్ల నిరసనగా ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం.పాఠశాల ప్రిన్సిపాల్ రేఖ రాణి, విద్యార్థులకు అవాంతరాలు ఎదురవుతుండడంతో సంబంధిత అధికారులు ఈ సమస్యపై చురుకుగా స్పందించి, వెంటనే పరిష్కారం చూపాలని కోరారు.

---

# చౌటకూర్ మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

చౌటకూర్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా జి కవిత ఎంపిపి ఎస్ వెండికోల్ ప్రధాన కార్యదర్శి గా మోతీలాల్ యు పి ఎస్ చెక్రియాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, నాయకులు కుర్రి చంద్రశేఖర్, మొగులయ్య బిట్టు వసంత్ కుమార్ లు తెలిపారు.

---

# పేటలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించిన సీఐ రేణుక రెడ్డి




పెద్ద శంకరంపేట,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల. స్మరిస్తూ ర్యాలీని నిర్వహించినట్టు తెలిపారు ఈ ర్యాలీలో పేట ఎస్ఐ శంకర్ అల్లాదుర్గ్ ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి టేక్మాల్ ఎస్సై రాజేష్ రేగోడ్ ఎస్ఐ పోచయ్య లు ఆయా పోలీస్ స్టేషన్ సిబ్బంది సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

# విద్యుత్ కంచెలతో ప్రమాదం




పెద్ద శంకరంపేట్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని తమ పంట పొలాలను అడవి పందుల బారి నుండి కాపాడుకోవడానికి విద్యుత్ ఫెన్సింగ్ అమర్చుకోవడం చట్టబద్ధ నిషేధమని పెద్ద శంకరం పేట ఏఈ యాసీన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.వరి పొలాల చుట్టూ విద్యుత్ కంచ అమరచడం వలన రైతుల ప్రాణాలు మూగజీవుల ప్రాణాలు పోతాయని దీనివల్ల ప్రాణ నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.. అందువల్ల వరి పంట పొలాల వద్ద ఎలాంటి విద్యుత్ కంచెలకు కరెంటు పెట్టవద్దని తెలిపారు.. ఎవరైనా రైతులు కరెంటు ఫెన్సింగ్ కు తగిలి విద్యుత్ షాక్కు గురైన చట్టపరమైన చర్యలు తీసుకోబడనని పెద్ద శంకరంపేట విద్యుత్ ఏఈ సూచించారు.

---

# హిందూ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ జహీరాబాద్ బంద్



జహీరాబాద్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలను నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ధార్మిక సంఘాల పిలుపుతో పట్టణంలో బుధవారం బంద్ నిర్వహించారు. దీంతో వాణిజ్య, వ్యాపార సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. దుకాణదారులు, వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి బంద్ కు సహకరించారు. బంద్ సందర్భంగా భవాని మందిర్ ఆలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా హిందూ సంఘాల నాయకులు భారీ ర్యాలీ చేపట్టారు. ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసానికి పాల్పడే విద్రోహులను కఠినంగా శిక్షించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. జహీరాబాద్ బంద్ పిలుపు నేపథ్యంలో పట్టణంతో పాటు డివిజన్ లోని ధార్మిక సంఘాల నాయకులు, యువకులు ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.

---

# వివాహా వేడుకల్లో పాల్గొన్న టీ ఎస్ ఎస్ సీ సీ డి సీ మాజీ చెర్మన్ నరోత్తం



కోహిర్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : కోహిర్ గ్రామంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన మాచీరెడ్డిపల్లి గ్రామం రుబెన్ కుమారుని వివాహానికి టీ ఎస్ ఎస్ సీ సీ డి సీ మాజీ చెర్మన్ వై.నరోత్తం హాజరు అయి నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ వివాహా వేడుకల్లో నాయకులు పి.జి.ఈశ్వర్, మాజీ సర్పంచ్ అశోక్,చెంగల్ జైపాల్,తదితరులు ఉన్నారు.

---

# పాము కాటు వేస్తే వెంటనే ఏం చేయాలంటే

- వర్షాకాలం సమయం కాబట్టి చాలా చోట్ల పాము కాట్ల ఘటనలు
- ప్రశాంతంగా ఉండడమే మొదటి దశ
- వీలైనంత త్వరగా పాము కరిచిన వ్యక్తికి వైద్య సదుపాయం అందించేలా చర్యలు తీసుకోవాలి

## పాముకాటు పై ప్రత్యేక కథనం



కొండాపూర్,అక్టోబర్ 24 ( మెతుకు సీమ న్యూస్) : ప్రస్తుతం వర్షాకాలం సమయం కాబట్టి చాలా చోట్ల నీటి ప్రవాహనికి పాములు వాటి చోటు నుంచి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలకు తరలి వస్తుంటాయి. అలాంటి సమయంలో మనుషులకు పాముల నుంఊచి అనేక ప్రాణాంతక సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సమయంలో పాములు మనుషులను కాటు వేయడం ద్వారా ఒక్కోసారి సరైన సమయంలో ట్రీట్మెంట్ అందించకపోవడంతో ప్రాణాలు కూడా కోల్పోతుంటారు. అయితే పాము కాటు వేసిన వెంటనే మనిషి చేయాల్సిన కొన్ని జాగ్రత్తలను ఓసారి తెలుసుకుందాం.ఎవరికైనా పాము కరిచిన తర్వాత అత్యంత కీలకమైన దశ " ప్రశాంతంగా ఉండడమే ". పాము కరిచిందని ఎక్కువగా భయాందోళనకు గురి అయితే అది హార్ట్ బీట్ రేట్ పెంచడానికి తోడ్పడుతుంది. దీంతో శరీరంలో చేరిన విషయం మరింత వేగంగా శరీరం మొత్తం చేరడానికి తోడ్పడుతుంది. కాబట్టి లోతైన శ్వాస తీసుకుని వీలైనంత ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఆ తర్వాత పాము ఎక్కడైతే కాటు వేసిందో అక్కడ సబ్బు నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పుండు పై భాగంలో ఏదైనా విషం ఉంటే గనక అది తొలగించడానికి సహాయపడుతుంది.ఆ తర్వాత పాము కాటు వేసిన భాగానికి కాస్త పైన, కింద ప్రాంతాలలో గట్టిగా ఒక బట్ట కట్టడం ద్వారా విషం శరీరంలోని మిగతా భాగాలకు కాస్త నిదానంగా వెళుతుంది. దీంతో ప్రమాద స్థాయి కొద్దివరకు తగ్గించవచ్చు. ఇక అలాగే వీలైనంత త్వరగా పాము కరిచిన వ్యక్తికి వైద్య సదుపాయం అందించేలా చర్యలు తీసుకోవాలి. వీలైతే



ఆసుపత్రికి ముందుగానే విషయం అందించి పాము కాటేసిన వ్యక్తి అక్కడి చేరుకునే లోపే అక్కడ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసే విధంగా చూసుకోవాలి. ఇలా అనేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పాము కాటు వేసిన దాని నుంచి కోలుకునేందుకు అవకాశం ఉంటుంది.

# కన్నీళ్ల సాగరం

## జీవితం చివర్లో... ఒంటరోళ్లమయినం!



బైండ్ల శ్రీనివాస్
సంగారెడ్డి బ్యూరో

అర్ధరాత్రి దాటింది. ఊరు ఊరంతా గాఢనిద్రలో జోగుతున్నట్టుంది. ఎక్కడా ఎలాంటి అలికిడి లేదు. కానీ ఏదో పెద్ద ప్రమాదమే ముంచుకురాబోతున్నట్లు కుక్కలు ఒక్కతీరుగ శోకం పెట్టి ఏడుస్తున్నయి. ఇంటి అరుగు మీద పడుకున్న మైసవ్వకు ఎంత ప్రయత్నించినా కునుకు రావడం లేదు. నిద్రపోయేందుకు ఎంత గింజులాడుతున్నా కంటిరెప్ప కూడా మూతపడట్లే.

అట్లా చాలా సేపు అటూ ఇటూ బొర్లిన మైసవ్వ అరుగు మీది నుంచి లేసింది. నాలుగు అడుగులు వేద్దామని చేతిల కట్టె పట్టుకొని కొంత దూరం నడిసింది. అలా ఇరవై అడుగులు వేసిందో, లేదో ఒక్కసారిగా ముందర ఏదో పెద్ద రాకాసి ఉన్నట్లు అదురుతిన్నది. కాసేపు ఆ వైపు అట్లే చూసి కన్నీళ్లు పెట్టుకుంటూ మల్లా అరుగు దగ్గరకొచ్చింది.

ఈసారి ఎట్లయినా నిద్రపోవాలని చెద్దరు తీస్కోని నిండా కప్పుకున్నది. ఇట్ల కండ్లు మూయంగనే... ఇందాక కళ్ల ముందర కనిపించిన దృశ్యం తన ముందే ఉన్నట్లు అన్పించి అదాటున లేసి కూసుంది. ఇందాక తను నడ్సుకుంటు పోయిన దిక్కు మల్లోసారి చూసింది. పున్నమి వెన్నెలలో దూరంగా ఆకాశాన్ని తాకుతున్నట్లున్న ఆ దృశ్యం మరింత స్పష్టంగా కానొచ్చింది.

'ఏ జన్మల ఏం పాపం చేసినమో.. ఈ జన్మల అనుభవించపడ్తిమి. ఈ ప్రాజెక్టు మా బతుకులను ఆగంజేసె. తాత ముత్తాతల నుంచి ఈడ్నే బతికితిమి. ఊరు ఖాళీ జేయాల్నంటే పానం పోయినంత పనయితాంది. దేవుడా... నీ దగ్గరకన్న కొంటపో' అంటూ దూరంగా రాకాసి మాదిరి కనిపిస్తున్న మల్లన్నసాగర్ కట్ట దిక్కుజూస్తూ కళ్లనిండా నీళ్లు దీసుకున్నది మైసమ్మ. ఆమె ఒక్కర్తే కాదు ముంపు గ్రామాలల్ల వృద్ధుల ఒలపోత గిట్లనే ఉంది.

తెల్లారింది. పది కావొస్తోంది. 'కొండయ్యా... ఓ కొండయ్యా.. ఇంట్ల ఎవలన్న ఉన్నరా? ఓ కొండయ్యా' అంటూ ఎవరో పిలుస్తున్నరు. 'ఎవలు కావాలె.. అస్తున్నా.. ఎవలు మీరు?' అంటూ ఇంట్లకెల్లి బయటకొచ్చింది మైసవ్వ. ఆఫీసర్లలాగ కన్పించెసరికి... 'ఏం కావాలె సారూ.. కొండయ్య నా కొడుకే. పొలం కాడికి పోయిర్రు' అని చెప్పింది. 'మీ కొడుకొచ్చినంక చెప్పు... మీ కొడుకు, కోడలుకే ప్యాకేజీ కింద డబ్బులొస్తయి. నీకు రావు. ఈ సంగతి ఎన్నిసార్లు జెప్పినా యింటలేడు. మా యమ్మకు కూడ ఇయ్యండని మల్లా మల్లా దరఖాస్తు ఇస్తుండు. అట్ల ఇయ్యకని చెప్పెంటందుకే వచ్చిన'అంటూ అసలు సంగతి చెప్పిండు.

'అయ్యో.. అట్లంటే ఎట్ల సారూ... నేను కూడ ఈ ప్రాజెక్టు జెయ్యబట్టే ఆగమైతుంటిని. మా ఇంటాయన సచ్చిపోతే నాకు పైసలు ఎందుకియ్యరు. మా ఊర్ల శానామంది నాలాంటోళ్లకు ఇట్లనే జెప్తున్నరంట. మీకు న్యాయమెట్లయితది' అంటూ గట్టిగ ఏడుస్తూ అడగవట్టింది మైసమ్మ. ఆ మాటలేవీ పట్టించుకునే స్థితిలో లేని ఆ ఆఫీసరు టకటకా ఆడ్నుంచి ఎల్లిపోయిండు.

'అరవై అయిదేండ్లు దాటినంక భార్యనో, భర్తనో సచ్చిపోయినోళ్లంటే ఆళ్లకు పైసలియ్యరంట. మనమంత ఒంటరోళ్లమంట. కొడుకు కాడనో, కూతురు నీడనో సచ్చేదాక బతకాల్సిదేనంట' అంటూ ముంపు గ్రామాలల్ల ఒంటరి వృద్ధులు ఒకలికొకలు చెప్పుకొని ఏడ్వసాగిర్రు. 'నీళ్లల మునిగిపోతున్న బత్కులు మనయి. మన పేరు మీద కూడ కొన్ని పైసలొస్తె బిడ్డలకు పనికొస్తయనుకుంటిమి. ఈ కష్టకాలంల మనతోని కూడ కడుపున పుట్టినోళ్లకు జరంత మేలయితదనకుంటే... ఇప్పుడు మనకేమీ ఇయ్యనంటుంటురి' అంటూ శోకాలు పెట్టుకున్నరు.

చివరకు ఊరిడిచి పెట్టాల్సిన రోజు రానే వచ్చె. కుటుంబాల లెక్క ప్యాకేజీలిచ్చిన అధికారులు ఒంటరోళ్లని ముద్రేసిన ముసలోళ్లను సంగాపూర్ల లోకలోళ్ల కోసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లల ఉంచిర్రు. కొడుకులు, బిడ్డలు ఒక చోట. ముసలోళ్లంతా ఒకతాన అన్నట్లు పరిస్థితి మారింది. ఉదయం లేవడం, గింత అన్నం తినడం, అంతా ఒకచోట కూసొని తమకొచ్చిన కష్టం గురించి చెప్పుకోవడం... ఇదే ఈ ఒంటరోళ్ల దినచర్యగ మారింది.

ఆరోజు కూడ ఒగ్గు మైసవ్వ, సుర్కంటి రామవ్వ, లక్ష్మి, గుర్రాల చిత్తవ్వ, శ్రీరాముల లక్ష్మి... ఒక్కతాన కూసున్నరు. 'ఓ అవ్వలూ... ఈ ఘోరం తెలిసిందా? గా మల్లారెడ్డి తాత చితిపేర్చుకొని సచ్చిపోయిండంట. తను ఒంటరోడినని ప్యాకేజీ ఇవ్వక, బిడ్డ బతుకు ఎట్లనోనని బెంగటిల్లి పాత ఊర్ల ఉన్న ఇంట్లనే కాష్టం పెట్టుకొని కాల్చుకుండట' అంటూ ఒగరుస్తూ వచ్చి చెప్పిండు కనకయ్య. 'అయ్యో... మొన్ననే పలకరించిండు. ఇంతల్నే ఇంత పాపమా?' అంటూ ఆ ముసలోళ్ల కన్నీళ్లు పెట్టుకున్నరు.

'బిడ్డల కష్టం చూస్తే తట్టుకోలేకపోతున్నం. భూములు పాయె. ఇండ్లు పాయె. చేశెటందుకు పనిలేదాయె. ఇట్లాంటి టైంల ఆళ్లకు మనం మరింత బరువైతిమి. మన పేర్ల మీద కూడ కొన్ని పైసలిచ్చేందుకు సర్కారోళ్లకు మనసు రాకపాయె. అందర్ని తీస్కొచ్చి ఈడ ఉండమని చెప్పిర్రి. ఎంత బాధపడ్డడో మల్లరెడ్డి. పానం తీస్కునే' అంటూ బిగ్గరగ రోదించింది చిత్తవ్వ.

ముసలోళ్లంత ఏడుస్తుండేసరికి అటు దిక్కు నుంచి పోతున్నోళ్లంత ఆళ్ల దగ్గరెకొచ్చిరి. విషయం తెల్సుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేసిరి. 'ముందుగాల అసలు భూములకు, ఇండ్లకు డబ్బులిచ్చి పంపుతమన్నరు. అందరం కొట్లాడంగ కొట్లాడంగ చివరకు ఇండ్లు, ప్యాకేజీలకు ఒప్పుకున్నరు. కానీ ఎంత మొత్తుకున్నా 65 ఏండ్లు దాటిన ఒంటరి పురుషులు, మహిళలకు ఇండ్లుగానీ, ప్యాకేజీ కింద పైసలు ఇచ్చేటందుకు ఆళ్లకు మనసు రాకపోయె. వాళ్ల రెక్కల కష్టం ఇచ్చినంత పనిచేస్తిరి' అంటూ కనకయ్య జరంత ఆవేశంగనే అన్నడు.




సూస్తుండంగనే ఏండ్లు గడిచిపోతున్నయి. తమకు కేటాయించిన ఇండ్లలో ఉన్న నిర్వాసితులను ఖాళీ చేయించి వాటిని తమకు అప్పగించాలని స్థానికులు డిమాండు చేయడం మొదలుపెట్టిర్రు. ఈ ముచ్చట కూడ ముసలోళ్లలో ఆందోళనను మరింత పెంచింది. 'ఆళ్లకు ఇస్తమని చెప్పిన ఇండ్లల్ల మనం ఉండమన్నరు. ఇప్పటిదాక మనకు ఏడ కట్టియ్యకపాయె. ఈ మున్సిపాలిటీలో ఉన్న బీదాబిక్కికి కూడ ఆశపెట్టిర్రి. లాటరీలు తీసి ఇళ్లను ఇచ్చినట్లేనని మురిపించి ఇయ్యకపాయె. ఆళ్లకు కూడ బాధుంటది. మనల్ని ఎప్పుడైన ఖాళీ చేయించొచ్చు' అంటూ రామవ్వ తోటోళ్లకు చెప్పబట్టింది.

ఈడ్నే ఉంటె ఆఫీసర్లు ఏదో రోజు జాలిపడన్నా తమకూ పరిహారం ఇస్తరనే ఆశ శానామందిల ఉంది. అందుకే ఒంటరోళ్లుగా ముద్రపడి అందరికి దూరంగా ఈ డబుల్ బెడ్రూం ఇండ్లలనే ఒంటరి జీవితాలకు వృద్ధులు అలవాటుపడ్డరు. ఏనాటికైనా న్యాయం జరగకపోతుందా? అంటూ దీనంగ ఎదురుచూస్తున్నరు.

కొత్తగ కట్టిన ఏటిగడ్డ కిష్టాపూర్ల ఉంటున్న తన కొడుకు దగ్గరికి పోయింది ఒగ్గు మైసవ్వ. ఆడ రెండు రోజులుండి... మల్లా ఒంటరోళ్లకు ఇచ్చిన ఇండ్ల దగ్గరకు వచ్చింది. ఆమె నడ్సుకుంట వస్తుండగ... ఆమెతో పాటే ఈ ఇండ్లల్లనే తలదాచుకుంటున్న మిగతా ముసలోళ్లు మెట్ల కాడ కూసొని ముచ్చట పెడుతుండటం చూసి మైసవ్వ కూడ ఆళ్ల దగ్గరకు పోయింది. ఏటిగడ్డ కిష్టాపూర్ నుంచి తాను మోసుకొచ్చిన దుర్వార్తను ఆళ్లతో పంచుకుంది. అంతే అందరి ముఖాల్లోనూ అంతులేని వేదన. కొయ్యబారినట్లు ఉండిపోయిర్రు.

'కుమ్మరి పోచయ్యకు కూడ భార్య లేదని, 65ఏళ్లు దాటినయని ప్యాకేజీ ఇయ్యలే. పాపం... అందరి సుట్టూ తిరిగిండు. ఒక్కగానొక్క కొడుకంటే పోచయ్యకు పానం. తన పేరు మీద డబ్బులు వస్తే... కొడుకుకు ఇద్దామనుకున్నడు. ఎన్ని ఏండ్లు తిరిగినా లాభం లేదనుకున్నడో.. ఏమో అడవిలకు పోయి సచ్చిపోయిండు' అంటూ మల్లోసారి పూర్తి వివరాలను చెప్పుకొచ్చింది. 'కొడుకు చివరి చూపునకు కూడ నోచుకోకపాయె. పోచయ్య బొక్కలే దొరికినయంట' అంటూ ఉబికి వస్తున్న కన్నీళ్లను చీరకొంగుతో ఒత్తిపట్టింది మైసమ్మ.

'ఊర్ల ఉన్నప్పుడు ఉన్నంతలో తిని సంతోషంగా ఉంటిమి. కొడుకులు, బిడ్డలు, మనుమలు, మనుమరాళ్లు... ఆ ఆనందమే వేరు. అట్ల పొలం కాడికి పొయ్యి చేతనైనంత పని చేస్తిమి. ఇప్పుడు ఏ సంతోషం లేకుండా పోయింది. తిన్న నాలుగు ముద్దలు కూడ పెయ్యికు పడ్తలేవు. మల్లారెడ్డిలాగ, పోచయ్య లెక్క ఎనకోముందో మనం కూడ తొవ్వ పట్టాల్సిందే. జీవితంల అన్నీ సూస్తిమి. కానీ మన కొడుకులు, బిడ్డలు, ఆళ్ల పిల్లలు ఎట్ల బతుకుతరో ఏమో' అనుకుంట వస్తున్న దు:ఖాన్ని ఆపుకుంటూ శ్రీరాముల లక్ష్మి ముక్కు చీదుకుంది.

'ఒకనాడు ఊరు ఊరంతా మనదే. ఉన్నోళ్లయినా, లేనోళ్లయినా ఊర్ల ఉంటే గొప్ప బలమున్నట్లు అన్పించేది. ఈ ఇండ్లలోకి మనల్ని తెచ్చి పడేసినంక ఎట్లనో అయిపాయె. ఒంటరోళ్లం... ఒంటరోళ్లమని చెవులల్ల అదే వినబడవట్టె. పది పదిహేనుళ్లు మంచిగ బతుకుతరని అనుకున్నోళ్లు కూడ గుండెపగిలి సచ్చిపోట్టిరి. ఊర్లు ఖాళీ చేయాలన్నప్పటి నుంచి ఇప్పటిదాక ఎప్పుడు ఏదో ఒక సావువార్త వినాల్సి వస్తుండె' అంటూ రామవ్వ బాధగ చెప్పుకొచ్చింది.

'ఇప్పుడన్న సర్కారోళ్లకు మనం మీద దయగల్గుతదో? లేదో? మన పేర్ల మీద కూడ ప్యాకేజీ ఇస్తె ఆ డబ్బులు కొడుకులు, బిడ్డలకిచ్చి ఆ సంతోషంతోనైనా కన్నుమూసే అదృష్టం ఉన్నదో? లేదో?' అనుకుంట కొన్నేళ్లుగా తాను ఒంటరిగ ఉంటున్న డబుల్ బెడ్రూం ఇంట్లోకి నడిచింది మైసమ్మ. డోరు తీసి లోపల అడుగుపెట్టింది.

ఎదురుంగ గోడకేలాడుతున్న భర్త మల్లయ్య ఫొటో కన్పించింది. మైసమ్మకు దు:ఖం కట్టలు తెచ్చుకుంది. ఆ ఫొటోను అట్లనే చూస్తు కుమిలి కుమిలి ఏడ్చింది. 'బిడ్డల కష్టం చూస్తు, ఈ సర్కారోళ్ల మొండితనం ముందు నిలవలేక గుండెపగిలే బాధయితోందయ్యా... నేను భరించలేకపోతున్న. నన్ను కూడా నీ దగ్గరకు తొందరగ తీస్కపో' అని రోదిస్తూ సొమ్మసిల్లి పడిపోయింది.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com